ప్రసవ వేదనలో ..

నల్లమల్ల బిడ్డ మృతి...

- సంబురాల్లో ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే
- కాగితాలకే పరిమితమైన పథకాలు
- స్వర్ణ మృతి ముమ్మాటికి ప్రభుత్వ హత్యే...
- డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త: పురుటి నొప్పి లతో తల్లడిల్లుతూ నరకయాతన అనుభవిస్తు న్న దళిత బిడ్డకు పురుడు పోసి తల్లిబిడ్డలను క్షేమంగా ఇంటింకి పంపించాల్సిన వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా... పురిటిలోనే బిడ్డకు జన్మనిచ్చి తల్లి మృతి చెందిన కొద్ది పాటి సమయానికే పుట్టిన బిడ్డ కూడా మృతి చెందినదని కుటుంబ సభ్యులు, బంధువులు తల్లడిల్లుతుంటే... ఆ కుటుంబ రోధనలు వినిపించని ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు క్రీడాకారులతో క్రికెట్ ఆడుతూ తన జట్టు గెలుపుతో సంబురాల్లో మునిగిపోయి మనవత్వాన్ని మంట కలిపారని డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. నల్లమల్ల ప్రాంతంలో జీవిస్తున్న ప్రజల సమస్యలను పరిష్కరించి వారికి అందుబాటులో ఉండి వారి సమస్యలను తన సమస్యలుగా భావించి ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పరుస్తానని చెప్పిన మాటలు నీటి మూటలుగానే మిగిలయని ఆయన పేర్కొన్నారు. నల్లమల్ల ప్రాంతం అభివృద్ధికి అమడ దూరంలో ఉందని ఈ ప్రాంతంలో జీవించే ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు 2014లో అచ్చంపేట నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసి 2019లో భవన నిర్మాణం పూర్తి చేసినప్పటికి ఆసుపత్రిలో ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా, వైద్య సిబ్బందిని ఏర్పాటు చేయకుండా ఆసుపత్రిని ప్రారంభించకపోవడంతో ఈ ప్రాంతంలోని ప్రజలకు వైద్య సేవలు అందించకుండా కాలయపన చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పదర మండలం వెలుమలపల్లి గ్రామానికి చెందిన స్వర్ణ ప్రసవం కోసం 180 కిలో మీటర్లు ప్రయాణం చేసిన ఫలితం దక్కకుండా తల్లి, బిడ్డలు మృతి చెందడం చాలా బాధకరమని, ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ప్రభుత్వాసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించి ప్రసవం కోసం వచ్చే మహిళలకు ప్రసవం తర్వాత కేసీఆర్ కిట్ పథకాలు అందించి మాతా శిశు మరణ రేటును తగ్గించామన్న మాటలు, పథకాలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయనన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలను ప్రారంభించి రాష్ట్రాన్ని అభివృద్ధి పరిచి రాష్ట్ర ప్రజలకు అందుబాటులో ఉంటున్నామని ప్రగల్భాలు పలికే నాయకుల మాటలు ప్రసవ వేదనతో నిండు గర్భిణీ మృతి చెందిన కూడా ఆ కుటుంబాన్ని పరామర్శించిన పాపన పోలేదని, గతంలో ఎంతో మంది వైద్యం అందక ప్రాణాలు కోల్పోయిన కూడా ఈ ప్రాంతంపై చిత్తశుద్ధిలేని ఎమ్మెల్యేగా నిలిచారని ఆయన పేర్కొన్నారు.

రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మంత్రికి మొక్కను అందజేస్తున్న దృశ్యం

రక్తదానం చేస్తున్న వారితో మాట్లాడుతున్న మంత్రి

మంత్రిని సన్మానిస్తున్న దృశ్యం

మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



తెలంగాణ వచ్చాకే..

కులవృత్తులకు న్యాయం..!

గోపాలమిత్రలు సంతోషంగా ఉన్నారు

బండమీదిపల్లిలోని

పశు పరిశోధన కేంద్రం ఎక్కడికి తరలిపోదు

10 ఎకరాలకు బదులుగా

20 ఎకరాల స్థలాన్ని ఇస్తున్నాం

రక్తదాన శిబిరం ప్రారంభోత్సవంలో

రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 30 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతే కులవృత్తులకు న్యాయం జరుగుతోందని రాష్ట్రఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. జిల్లా పశు పరిశోధనా కేంద్రం, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లాశాఖల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం మహబూబ్‌గర్‌లోని బండమీదిపల్లి వద్ద ఉన్న ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన ఉచిత రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా 220 మంది రక్తదానం చేయగా మంత్రి వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పాటుకు ముందు గోపాలమిత్రలకు వేతనం నెలకు కేవలం రూ. 3 వేలు మాత్రమే ఇచ్చేవారని, తెలంగాణ ఏర్పడిన తర్వాత నెలకు రూ. 11 వేలు వేతనం అందిస్తున్నామని తెలిపారు.

మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

గోపాలమిత్రల సేవలు బాగా విస్తరించడం వల్ల పశుసంపద పెరిగి పాల ఉత్పత్తిలో ముందుంటున్నామన్నారు.

పాడి పరిశ్రమను ఇంకా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. గోపాలమిత్రల సేవలు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో తాము సంతోషంగా ఉన్నామని, గుర్తింపు, గౌరవం లభిస్తున్నదని గోపాలమిత్రలు పేర్కొనడం సంతోషకరమన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాను రాష్ట్రంలో నంబర్‌వన్ స్థానానికి తీసుకుపోవడమే తమ లక్ష్యమని, అందులో భాగంగానే గతంలో ఎప్పుడూ జరగనంత అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. జిల్లా కేంద్రంలో నూతన కోర్టు కాంప్లెక్స్ భవన నిర్మాణం కోసం వెటర్నరీ పాలిటెక్నిక్ సమీపంలో 10ఎకరాల స్థలాన్ని కేటాయించామని, అందుకు బదులుగా పశు పరిశోధన కేంద్రానికి 20 ఎకరాల భూమిని కేటాయిస్తున్నామని తెలిపారు. వెటర్నరీ పాలిటెక్నిక్, పశు పరిశోధన కేంద్రం ఇక్కడి నుంచి తరలిపోతున్నామని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని వాటిని ఎక్కడికి తరలించమని అక్కడే కొనసాగుతాయని మంత్రి స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలో గతంలో అభివృద్ధికి నోచుకోని బండమీదిపల్లి, వీరన్నపేట, పాతపాలమూరు, ఏనుగొండ లాంటి కాలనీలను ఊహించని స్థాయిలో సమాంతరంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ గంజి వెంకన్న, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు గోపాల్‌యాదవ్, జిల్లా గొర్రెల కాపరుల సహకార సంఘం అధ్యక్షుడు శాంతన్నయాదవ్, పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ మధుసూదన్‌గౌడ్, రెడ్‌క్రాస్ చైర్మన్ నటరాజ్, యాదగిరిగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కుల దినోత్సవంపై సమీక్షా సమావేశం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 30, ప్రభాతవార్త: గ్రామాల్లో జరిగేమతపరమైన వేడుకల నిర్వహణ సందర్భంగా జరిగే ముందస్తు సమావేశాల్లో సివిల్ రైట్స్‌దేకు సంబంధించిన అంశాలు సైతం చేర్పించి సమావేశాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ చర్చల సందర్భంగా గ్రామాల్లో జరిగే మతపరమైన వేడుకల సందర్భంగా దళితుల పట్ల బేదభావాలు - మిగతా4లో..

ఈవీఎం గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 30 ప్రభాతవార్త : ఈవిఎం గోదామును శుక్రవారం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తనిఖీ చేశారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సముదాయంలో ఉన్న ఈవిఎం గోదామును జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తనిఖీ చేశారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలక ఒకసారి నిర్వహించే గోదాము తనిఖీలో భాగంగా తాళంవేసి ఉన్న స్ట్రాంగ్ రూమ్‌ను ఎంఆర్ఓ, అన్ని రాజకీయ పార్టీ వారి అందరితో కలిసి రెవెన్యూ సిబ్బందితో తాళం తీయించి పరిశీలించారు. భద్రతలో ఏ మాత్రం - మిగతా4లో..

నిబంధనలను పాటిస్తూ కొత్త సంవత్సరం

వేడుకలను నిర్వహించుకోవాలి:జిల్లా ఎస్పీ

వనపర్తి క్రైమ్, డిసెంబర్ 30 ప్రభాతవార్త: నిబంధనలను పాటిస్తూ కొత్త సంవత్సరం వేడుకలను జరుపుకోవాలని వనపర్తి జిల్లా ఎస్పీఅపూర్వరావు జిల్లా ప్రజలకు సూచించారు. తీపి గుర్తులతో గడిచిపోతున్న 2022 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ రానున్న 2023 సంవత్సరానికి ఆనందంగా స్వాగతం పలికేవేళ ప్రజలు జాగ్రత్తలు నియమ నిబంధనలు పాటించాలని గతంలో - మిగతా4లో..

మన ఊరు మనబడితో ప్రభుత్వ పాఠశాలలకు మహర్ధశ:జిల్లా కలెక్టర్

మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 30 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పాఠశాలల మౌలిక సదుపాయాల కల్పన పనులు త్వరగా పూర్తిచేసి పాఠశాల ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని, మన ఊరు మనబడితో ప్రభుత్వ పాఠశాలలకు మహర్ధశ అన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. శుక్రవారం ఉదయం నర్వ మండలంలోని ఎంపియుపిఎస్ రాయికోడ్, ఎంపిపిఎస్, పాతర్చేడ్, ఎంపిపిఎస్, ఉన్నత పాఠశాల ఉందేకోడ్, ఎంపిపిఎస్ నర్వ పాఠశాలలను జిల్లా కలెక్టర్ పర్యటించారు. ఆయా ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించిన కలెక్టర్ మన ఊరు మనబడి కింద చేపట్టిన పనులను పర్యవేక్షించారు. పనుల్లో వేగం పెంచి త్వరగా పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఎస్ఎంసి సభ్యులు, సర్పంచ్‌లను ఆదేశించారు. జిల్లాలో మన ఊరు మనబడి కింద నర్వ మండలంలో 9 పాఠశాలలను మొదటి విడతలో ఎంపిక చేసుకోవడం జరిగిందని, ఎంపిక చేసిన వాటిని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం చేయాల్సిన పనులలో జాప్యం లేకుండా విద్యుత్, ఫ్లోరింగ్, మరుగుదొడ్లు, పెయింటింగ్, పాఠశాల ప్రహరీగోడ నిర్మాణ పనులు పూర్తయిన పాఠశాలకు పక్షం రోజులలో ఫరీనచర్, గ్రీన్ చాక్‌బోర్డులు ఇస్తున్నట్లు తెలియజేశారు. పనులు పూర్తయిన పాఠశాలలు బిల్లులను వెంటనే సమర్పించాలని డీఈ, ఏఈలను ఆదేశించారు. మరికల్ మండలంలోని చితానుర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను సందర్శించి అక్కడ ఉన్న ప్రాథమిక ఉన్నత పాఠశాలలో రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయుల వివరాలు అడిగి పాఠశాలకు రాని ఉపాధ్యాయురాలుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తొలిమెట్టు కార్యక్రమాన్ని బాధ్యతాయుతంగా నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థుల సామర్థ్యాలు పెంచడానికే ఈ రోజు పరీక్ష నిర్వహించారు. విద్యార్థులతో ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. తదుపరి విద్యార్థుల సామర్థ్యాలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధ్యాయులు పాఠశాలకు సమయానికి చేరుకోవాలని విద్యార్థుల పట్ల శ్రద్ధను పెంచాలన్నారు. క్లాస్ రూమ్‌లలో బోధించే సమయంలో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ సహాయం బోధించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పతర్చేడ్ అంగన్‌వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి చిన్న పిల్లల రిపోర్టులను పరిశీలించి పిల్లలతో మమేకమై వారి ద్వారా తల్లిదండ్రుల పేర్లు, నివాస వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి శ్రీనివాస్, టిఎస్ఈడిబ్ల్యుఐడిసి డిఈ రాము, ఏఈ శ్రీకాంత్, ఎంపిడిఓ, కార్యదర్శిలు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎస్ఎంసి చైర్మన్‌లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్

పారదర్శకత, కష్టపడి పనిచేసే మనస్తత్వం, క్రమశిక్షణ ప్రతి ఉద్యోగికి అవసరం

నూతన కలెక్టర్ కార్యాలయంలో నేడు మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌చే బయోమెట్రిక్ విధానం ప్రారంభం

నెల రోజుల్లో ఇతర కార్యాలయాలలో సైతం బయోమెట్రిక్ విధానం అమలు

మూడు నెలల్లో జిల్లా, డివిజన్, మండల కార్యాలయాలు జిల్లా సర్వర్‌కు అనుసంధానం:జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు

మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 30 ప్రభాతవార్త : ప్రతి పనిలో పారదర్శకత, క్రమశిక్షణ అవసరమని, జిల్లా అధికారులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు. ప్రజలకు అతికొద్ది సమయంలోనే అన్ని కార్యాలయాల సేవలు అందుబాటులో ఉండాలన్న ఉద్దేశంతో రాష్ట్రప్రభుత్వం 55 కోట్ల రూపాయలు వెచ్చించి అన్ని జిల్లా కార్యాలయాలను నూతన కలెక్టర్ కార్యాలయ సముదాయంలోకి తీసుకు రావడం జరిగిందని అన్నారు. శుక్రవారం నూతన కలెక్టర్ కార్యాలయంలోని సమవేశ మందిరంలో బయోమెట్రిక్ విధానం అమలుపై జిల్లా అధికారులు, పాయింట్ పర్సన్‌లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ప్రతి పనిలో పారదర్శకత అవసరమని, అదేవిధంగా క్రమశిక్షణ కూడా అవసరమని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు సమయపాలన పాటించడంతో పాటు క్రమశిక్షణతో, జవాబుదారిగా ఉండాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం అన్నా కార్యాలయాలను అనుసంధిస్తూ నూతన కలెక్టర్ కార్యాలయంలో బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. ఈనెల 31న రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ బయోమెట్రిక్ విధానాన్ని ప్రారంభించనున్నారని కలెక్టర్ తెలిపరు. బయోమెట్రిక్ విధానం అమలు కోసం ఉద్యోగుల వివరాలను సమర్పించని వారు తక్షణమే సమర్పించాలని ఆయన ఆదేశించారు. ఉద్యోగుల హాజరుతో పాటు, జిల్లా అధికారులు, సిబ్బంది పర్యటనలు, సెలవులను సైతం బయోమెట్రిక్ ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు ఆన్‌లైన్ విధానాన్ని అభివృద్ధి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈవిధానంవల్ల ప్రజలకు మంచి సేవలు ఇవ్వడానికి అవకాశం కలుగుతుందని, ముందుగా కలెక్టర్ కార్యాలయంలో ప్రారంభించిన తర్వాత నెల రోజుల్లో ఇతర కార్యాలయాలలో 3 నెలల్లో జిల్లాలో అన్ని మండల, డివిజన్, జిల్లా కార్యాలయాన్ని జిల్లా సర్పంచ్‌కు అనుసంధానిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ విధానం అమలులో భాగంగా ప్రతి ఉద్యోగికి ఎలక్ట్రానిక్ గుర్తింపు కార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. నూతన కలెక్టర్ కార్యాలయాన్ని శుభ్రంగా ఉంచడం, శానిటేషన్, విద్యుత్ బిల్లులు, గార్డెన్ మెయింటెనెన్స్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.సీతా రామారావు, జిల్లా ఇన్ఫర్మేటివ్ అధికారి ఎంవివిఎస్ మూర్తి, బయోమెట్రిక్ విధానం అమలుపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా అధికారులు పర్యటనలో ఉన్నప్పుడు, సెలవుల్లో ఉన్నప్పుడు ఆన్‌లైన్‌లోనే ఎలా దరఖాస్తు చేసుకోవాలో, అదేవిధంగా ఈ విధానాన్ని సిబ్బందికి ఎలా అమలు చేయాలో వివరించారు. జిల్లా అధికారులు, పాయింట్ పర్సన్లు ఈ సమావేశానికి హాజరయ్యారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రతి విద్యార్థి కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి

రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 30 ప్రభాతవార్త : ప్రతి విద్యార్థి కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ కోరారు. శుక్రవారం ఆయన ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల కళాశాల వసతి గృహంలో 6 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని కంప్యూటర్ నేర్చుకోవాలని, సమయాన్ని వృధా చేయవద్దని, కంప్యూటర్ నాలెడ్జి ద్వారా మంచి అవగాహన పెంచుకోవచ్చని, అంతేకాక ప్రస్తుతం కంప్యూటర్ పరిజ్ఞానం ప్రతి ఒక్కరికి అవసరమని అన్నారు. ప్రతిరోజు విద్యార్థులకు కంప్యూటర్ నేర్పించేలా శిక్షకులను ఏర్పాటు చేయాల్సిందిగా ఆయన అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా గిరిజన విద్యార్థులు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని కలిగి ఉంటే ఏదైనా ఉద్యోగం పొందడంలో ఇది ఉపయోగపడుతుందని అన్నారు. అనవసరంగా సెల్‌ఫోన్ వంటి వాటి జోలికి వెళ్లకుండా కంప్యూటర్‌లో చదువుకు సంబంధించిన అంశాలను తెలుసుకోవాలని కోరారు. గిరిజన విద్యార్థులకు గతంలో హాస్టల్ కూడా ఉండేది కాదని, ఊరిబయట ఎక్కడ దూరంగా హాస్టల్ ఉండడం వల్ల ఇబ్బందులు ఉంటాయని గుర్తించి పట్టణం నడిబొడ్డున గిరిజన సంక్షేమ బాలికల కళాశాల వసతి గృహాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా మంచి భోజనంతోపాటు, ప్రతిరోజు గుడ్డు నాణ్యమైన భోజనాన్ని పెడుతున్నామని, విద్యార్థినిలు బాగా చదువుకోవాలని మంత్రి కోరారు. గిరిజనుల కోసం జిల్లా కేంద్రంలో సంత్ సేవాలాల్ మహరాజన దేవాయలంతో పాటు, కమ్యూనిటి హాల్, గిరిజన హాస్టల్స్ నిర్మించామని వీటన్నింటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముడా చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ వైస్‌చైర్మన్ గణేష్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రునాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కంప్యూటర్ ల్యాబ్‌లో విద్యార్థులతో మాట్లాడుతున్న మంత్రి

సంక్షేమ పథకాల అమలుతో రాష్ట్ర అభివృద్ధి...

- మెరుగైన వైద్య సేవల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ - ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, డిసెంబర్ 30, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం వారి కుటుంబాలకు భరోసాను కల్పించేందుకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి పేద ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన రాములుకు మంజూరైన రూ.20వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ఆయన నివాసంలో లబ్ధిదారుడికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదవశాత్తు గాయపడిన క్షతగ్రాతులకు మెరుగైన వైద్య సేవలు అందించి వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు చూపుతో సీఎం రిలీఫ్ ఫండ్ పథకాన్ని ప్రవేశ పెట్టారని ఆయన అన్నారు. ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి ప్రజలకు భరోసాను కల్పిస్తుందని, వితంతవు, వికలాంగు, వృద్ధాప్య, ఒంటరి మహిళల పెన్షన్లతో పాటు షాది ముబారక్, కళ్యాణలక్ష్మి పథకాలను అందిస్తూ పేద ప్రజల గుండెల్లో కేసీఆర్ చిరస్థాయిగా నిలిచిపోతున్నారని ఆయన పేర్కొన్నారు. దళితబంధు పథకాన్ని ప్రవేశ పెట్టి దళితులను అభివృద్ధి పర్చే లక్ష్యంతో రూ.10లక్షల రూ॥లను అందిస్తున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామీగా నిలిపేందుకు ప్రతినిత్యం కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అంతకు ముందు హైదరాబాద్‌లోని బొల్లారంలోని రాష్ట్రపతి భవన్‌లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు మధ్యాహ్న ఆతిథ్యమిచ్చారు. ఆతిథ్య కార్యక్రమంలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి

ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు-అక్రమ వెంచర్లు..

వనపర్తి టౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త: వనపర్తి పరిధిలొని శ్రీనివాసపురంలో ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 201లో ఉన్న భూమి ఆక్రమించి గది, కంపౌండ్ నిర్మాణాం చేశారని నాగవరన, మర్రికుంటలో ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 86లో ఆక్రమించి రియల్ వెంచర్ వేస్తున్నారని అచల పక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాఆట్లడుతూ వనపర్తిలో ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించు కొని ఎదేచ్ఛగా వాడుకుంటున్నా పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. వెంటనే వెంచర్ అనుమతి ఆపాలని 201లో ఆక్రమ నిర్మాణాలు తొలగించాలని డిమాండ్ చేశారు. వనపర్తిలో కోట్లల్లో పలుకుతున్న భుములను అమ్ముకుంటున్నా, ప్రభుత్వ భూములను ఆనుకొని ఉన్న భూములలో వెంచర్లు వేస్తున్న, వాటిని ఆక్రమించుకుంటే కూడా చూసిచూడనట్టు అధికారులు ఉన్నారని అన్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని, లేదంటే ప్రజలు తిరగబడతారని తాము వారి వెంట ఉండి ప్రభుత్వ భూములను ప్రజలకు చెందేలా చేస్తామని అన్నారు. వనపర్తి పక్కనే ఉన్న శ్రీనివాసపూర్ 201 సర్వే నెంబర్‌లో ఉన్న ప్రభుత్వ భూముని ఆక్రమించుకొని టేకు చెట్లు మిగతా తోట వేసి అందులో ఒక నిర్మాణం చేసి, ప్రభుత్వ అధికారులను నాయకులను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు. చుట్టు కంపౌండ్ నిర్మాణం చేసి తాళం వేసుకొని ఉంటే అక్కడున్న ప్రజా ప్రతినిధులు ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా ఉండడం చూస్తే లోపాయికారి ఒప్పందం జరిగిందని ఆయన విమర్శించారు. వెంటనే కలెక్టర్, వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి స్పందించి అక్కడ సర్వే చేసి వెంటనే ఆ ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని అచలపక్ష ఐక్యవేదిక నేతలు డిమాండ్ చేశారు. అలాగే సర్వే నెంబర్ 86 చుట్టుపక్కల కూడా ప్రభుత్వ భూమిని ఆక్రమించి వేస్తున్న వారి వెంచర్ల పర్మిషన్ ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, జానంపేట రాములు, యూత్ కాంగ్రెస్ నాయకులు నందిమల్ల చంద్రమౌలి, పాన్‌గల్ టీడీపీ అధ్యక్షులు పొట్టినేని గోపాలకృష్ణ నాయుడు, రమేష్, ఉమ్మల రాములు నాయుడు, బొడ్డుపల్లి సతీష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాన్ని పరిశీలిస్తున్న అచలపక్ష ఐక్యవేదిక నాయకులు

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛతా పోటీల నిర్వహణ

పాల్గొన్న 500మందికి పైగా విద్యార్థులు

మహబూబ్‌నగర్ ప్రతినిధి,డిసెంబర్ 30,ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో విద్యార్థులకు స్వచ్ఛతా కాంపీటీషన్స్ నిర్వహించారు. ఈమేరకు మున్సిపాలిటీ కౌన్సిల్ హాల్‌లో పోటీలు నిర్వహించగా చైతన్య సెంట్రల్ స్కూల్, ప్రజ్ఞ,గాంధీ రోడ్ హైస్కూల్ విద్యార్థులు 500మందికి పైగా పాల్గొన్నారు. డ్రాయింగ్, వాల్‌పెయింటింగ్, ఎస్సే రైటింగ్ మూవీ మేకింగ్‌పై స్వచ్ఛతా పోటీలు నిర్వహించారు. అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్, మున్సిపల్ కమిష నర్‌ప్రదీప్ కుమార్ విజేతలకు బహుమ తులు అందజేశారు.కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవీందర్‌రెడ్డి, వాణికుమారి,హెల్త్ అసిస్టెంట్ వజ్రకుమార్‌రెడ్డి, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

భైరి నరేష్‌పై చర్యలు తీసుకోవాలి...

అచ్చంపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త: కొడంగల్‌లో చేపట్టిన ఓ సమావేశంలో హిందు ఆరాధ్యదైవమాన అయ్యప్ప స్వామి మాలాధరణను అవహేళన చేసి కించపరుస్తూ మాట్లాడి భైరి నరేష్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అచ్చంపేట నియోజకవర్గంలోని అచ్చంపేట, చారకొండ, అమ్రాబాద్ మండలాల్లో భజరంగదళ్, హిందువాహిని, అయ్యప్పస్వాములు నిరసన కార్యక్రమాలు చేపట్టి ఆయా పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. భైరి నరేష్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే హిందు సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అయ్యప్పస్వాములు, హిందు దేవతలపై అసభ్య పదజాలం వాడుతూ హిందు మనోభావాలు దెబ్బతినేలా ప్రసంగించడం హిందు సమాజం మొత్తం నిరసన చేయడం, పోలీసులు బాధ్యతగా హిందు మనోభావాలు దెబ్బతిసిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు అనిల్, భిక్షపతి, కృష్ణయ్యయాదవ్, గోళి రాజ్, నాగరాజు, బొడ్డుపల్లి శ్రీనివాస్, నరేష్, గణేష్, సందీప్, మధు, శివ తదితరులు ఉన్నారు.

రజకులు ఏకం కావాలి...

రజక సంఘం నాయకులు అంకు సురేందర్

వంగూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త: రజక వృత్తిదారులు, చాకలి ఐలమ్మ వారుసులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకునేందుకు రజకులంత ఏకం కావాలని ఆ సంఘం నాయకులు ఆంకు సురేందర్ అన్నారు. శుక్రవారం వంగూరు మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. రంగాపూర్ గ్రామ అధ్యక్షులు బొడ్డుపల్లి బొందయ్య, ప్రధాన కార్యదర్శిగా జంగయ్య, ఉపాధ్యక్షులుగా రమేష్, మహిళా అధ్యక్షురాలుగా రాములమ్మ, అలివేలు, కోశాధికారిగా పాండు, సోషల్ మీడియా ఇన్‌చార్జిగా రమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీని మేకల కృష్ణయ్య, పగిళ్ల గోపాల్, అంకు సురేందర్‌ల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులు పగిళ్ల సత్యం, చిలికేశ్వరం అశోక్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ప్రయాణీకుల సౌకర్యార్థం బెంచీల ఏర్పాటు

వెల్దండ, డిసెంబర్ 30, ప్రభాతవార్త:వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ బస్టాండ్ ఆవరణలో ప్రయాణీకుల సౌకర్యార్థం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేంద్రెడ్డి సమకూర్చిన బెంచీలను శుక్రవారం ఫౌండేషన్ సభ్యులు ఏర్పాటు చేసి ప్రారంభించారు. ప్రయాణీకుల సౌకర్యార్థం బెంచీలను ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు ఫౌండేషన్ చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చక్రవర్తిగౌడ్, జయంత్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, యాదగిరి, ప్రసాద్, యాదయ్య, ఆంజనేయులు, పాపయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

ఆర్థిక సహాయం..మండలకేంద్రానికి చెందిన గొడుగు చిన్న జంగయ్య గురువారం మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని ఐక్యత ఫౌండేషన్ సభ్యులు పరామర్శించి చైర్మన్ సమకూర్చిన రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించి మృతుని కుటుంబానికి అండగా నిలుస్తామన్నారు. కార్యక్రమంలో ఎర్ర శ్రీను, రమేష్, రామకృష్ణ, చిన్నయ్య, రాజు, శివతో పాటు ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు.

కల్తీకల్లు కాటుకు మహిళ మృతి

మిడ్జిల్,డిసెంబర్ 30 ప్రభాతవార్త : కల్తీకల్లు కాటుకు మహిళ మృతి చెందిన సంఘటన శుక్రవారం మిడ్జిల్ మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని వెలుగొమ్ముల గ్రామానికి చెందిన శివమ్మ (60) గురువారం వింతగా ప్రవర్తిస్తుండడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలు శివమ్మ నిత్యం గ్రామంలో కల్లు సేవిస్తూ ఉండేదని, గ్రామంలో కొందరు కల్తీ కల్లు అమ్ముతున్నారని కల్తీ కల్లు సేవించడం వల్లే శివమ్మ అనారోగ్యానికి గురై మృతి చెందిం దని గ్రామంలో కొందరు పేర్కొన్నారు. సిహెచ్ కల్పిన కల్తీ కల్లు విక్రయిస్తున్నారని గ్రామంలో కల్తీకల్లును అరికట్టాలని ఎక్సైజ్ అదికారులకు అనేక మార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం వల్లనే గ్రామంలో కల్తీ కల్లు కాటుకు మహిళ బలైందని గ్రామంలో కల్తీ కల్లు విక్రయిస్తున్న వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి చర్యలు చేపట్టాలని గ్రామస్తులు ఎక్సైజ్ అధికారులను కోరుతున్నారు.

బస్వాయపల్లి గ్రామస్థులకు రగ్గుల పంపిణీ

దేవరకద్ర డిసెంబరు 30 ప్రభాతవార్త: దేవరకద్ర మండలం బస్వాయపల్లిలో శుక్రవారం గ్రామస్థు లకు సోలార్ కంపెని అధ్వర్యంలో 60 ఏళ్ళ పైబడ్డ వధ్దులకు యంపీపీ రమాశ్రీకాంత్‌యాదవ్ రగ్గులను పంపిణీ చేశారు. ప్రతి ఏడాది ఈ విధంగా గ్రామస్థులకు సోలార్ కంపెని అధ్వర్యంలో రగ్గులను పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యంపీపీ రమాశ్రీకాంత్‌యాదవ్ మాట్లాడుతూ ప్రజాసేవతోనే జన్మ ధన్యమవుతుందన్నారు. అందుకే ప్రతిఒక్కరూ తమ జీవితకాలంలో ప్రజాసేవచేయడానికి సమ యాన్ని కెటాయించాలన్నారు. సోలార్ కంపెని ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహించడం సంతోషకర విషయమన్నారు. గ్రామస్థుల తరపున ఆ కంపెనీ నిర్వహకులను యంపీపీ అభినందిం చారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జ్యోతి,సర్పంచ్ సుజాత,సోలార్ కంపెని యాజమాన్య ప్రతినిధి వెంకటరాజు,పంచాయతీ కార్యదర్శి మోహన్,నాయకులు రవీందర్‌గౌడ్,శ్రీనివాసులు, హర్షవర్ధన్‌రెడ్డి,రమేశ్,చంద్రమౌళి, శ్రీశైలం,వీఆంఏలు దీపిక,వెంకటయ్యలతో పాటు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ను వెంటనే సస్పెండ్ చేయాలి..

వనపర్తి టౌన్,డిసెంబర్ 30 ప్రభాతవార్త: అచలభారతీయ విద్యార్థి పరిషత్ వనపర్తి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఛాంబర్ ముందు అధికార దుర్వినియోగం చేసినందుకు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నగర కార్యదర్శి బాలకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (మెన్స్) ప్రిన్సిపల్ శ్రీనివాస్ బీ.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విద్యాలయం ప్రిన్సిపల్, కోఆర్డినేటర్ గా రెండు బాధ్యతలు నిర్వహిస్తూ గౌరవ భృతి తీసుకుంటూ వృధా కాగితాలు, పాత రికార్డులు అమ్మి డబ్బులు ఖాతాలో జమ చేయకుండా అధికార దుర్వినియోగం చేస్తూ దానిలో గెస్ట్ అధ్యాపకులు లేకున్నా 12మంది పీహెచ్‌డీ అర్హత గలవారు వచ్చిన నియమించకుండా బంధువులను, అర్హతలేని వారిని ఉంచి ప్రభుత్వం నుండి వచ్చే వేతనం మొత్తం తీసుకుంటున్నారని తెలిపారు. ఈ విధంగా ఈ విషయాన్ని లోపల జరుపుతూ నిజాన్ని బయటకు రాకుండా కళాశాల కై కొమ్ముకాస్తున్నారని అన్నారు. ఈ విదంగా డిగ్రీ కళాశాలను పక్కదారి పట్టిస్తూ కళాశాలను నడుపుతున్న ప్రిన్సిపల్ ను వెంటనే సస్పెండ్ చేయాలని ఎబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ వంశీ, తేజ, పవన్, తదితరులు పాల్గొన్నారు.

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు ఆదర్శంగా నిలవాలి

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్న దృశ్యం

విద్యార్థినిని అభినందిస్తున్న కలెక్టర్

మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబర్ 30 ప్రభాతవార్త : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సొసైటీ ఆధ్వర్యంలో గద్వాల జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 5 సెప్టెంబర్ 2022 నుండి వారం రోజుల పాటు స్వచ్ఛ గురుకుల వారోత్సవాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. స్వచ్ఛ గురుకుల వారోత్సవాలలో ఉత్తమ పనితీరు కనబరిచిన పాఠశాల, కళాశాలలకు జిల్లా కలెక్టర్ శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో బహుమానాలు ఇవ్వడం జరిగింది. ఇందులో మొదటి బహుమతి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల గట్టుకు రూ. 20 వేలు, అలంపూర్ పాఠశాలకు రూ. 15 వేలు, మానవపాడు పాఠశాలకు రూ. 10 వేల చెక్కులు ప్రోత్సాహకాలుగా అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (ఎల్‌బి) అపూర్వ చౌహాన్, ప్రాంతీయ సమన్వయ అధికారి రఘు, వాణి, సురేఖ, ఖాజా ఆయా సాంఘిక సంక్షేమ కళాశాల ప్రధానాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

చదువులో చక్కని ప్రతిభ కనబర్చి ఉన్నత స్థానానికి చేరుకోవాలి

చదువులో చక్కని ప్రతిభ కనబర్చి ఉన్నత స్థానానికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించారు. శుక్రవారం కలెక్టర్ చాంబర్‌లో తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో రామానుజన్ జయంతిని పురస్కరించుకుని ఈనెల 27వతేదీన రాష్ట్రస్థాయిలో నిర్వహించిన గణిత టాలెంట్ టెస్టులో జోగులాంబ గద్వాల్ జిల్లా బీచుపల్లిలో ఉన్న తెలంగాణ గురుకుల విద్యాలయానికి చెందిన గౌతమ్ యాదవ్ రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించినందున విద్యార్థిని, ఉపాధ్యాయులు రమేష్‌గౌడ్‌ను జిల్లా కలెక్టర్ అభినందించారు. రాష్ట్ర స్థాయిలో నాలుగో స్థానం సాధించిన ఉలేందర్, ప్రధానోపాధ్యాయులు అగస్టిన్‌ను అభినందించారు. కార్యక్రమంలో గణిత ఫోరం గద్వాల శాఖ అధ్యక్షులు జహూరుద్దిన్, ప్రధాన కార్యదర్శి కృష్ణ, విష్ణు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల అభ్యున్నతే ధ్యేయం..

ఆర్యవైశ్య మహాసభ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ

బిజినేపల్లి,డిసెంబర్ 30 ప్రభాతవార్త : సామాజిక సేవలో ముందుంటూనే నిరుపేద ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ తెలిపారు. మండల కేంద్రంలోని గాంధీ స్మృతి వనంలో శుక్రవారం ఆర్యవైశ్య మహాసభ నూతన సంవత్సరం 2023 క్యాలెండర్‌ను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా వెనకబడిన వర్గాల అభివృద్ధి కోసం ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక కార్యక్రమాలు,సేవా కార్యక్రమాలు చేపట్టి తమవంతు సామాజిక బాధ్యతను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సమాజంలోని ఆర్థిక అసమానతలను తగ్గించేందుకు ఆర్యవైశ్య మహాసభ ద్వారా తమవంతు బాధ్యతగా ఎక్కడికి అక్కడ ఆర్థిక, వస్తు సహాయం అందిస్తూ ఆర్యవైశ్య మహాసభ ద్వారా తమవంతు బాధ్యతగా ఎక్కడికి అక్కడ ఆర్థిక, వస్తు సహాయం అందిస్తూ ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. మానవ సేవే మాధవ సేవ అనే భావనతో తోటివారికి తమవంతు సహకారం అందిస్తూ పలువురికి సేవా గుణంగా ఆదర్శంగా నిలుస్తున్నారని ఆర్యవైశ్యులను అభినందించారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబాటుకు గురైన ఆర్యవైశ్యులను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేసి వారు అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం చేయూత అందించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్, వెల్దండ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆంజనేయులు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గంధం వెంకటేష్, మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి రవికుమార్, నూకల శివగణేష్, మేడిశెట్టి రమేష్, నరసింహ, సుబ్రహ్మణ్యం, కట్టరమేష్, కట్ట నాగరాజు, బాలకృష్ణ, గుబ్బ తిరుపతయ్య తదితరులు ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, నాయకులు

బీఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై...

- ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి సమక్షంలో పలు పార్టీల నాయకుల చేరికలు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 29, ప్రభాతవార్త:తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా గడపగడపకు చేరడాన్ని చూసి ప్రతిపక్ష పార్టీల నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తిమ్మాజిపేట మండలం ఆర్‌సీ తాండకు చెందిన కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి నివాసంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 76 సంవత్సరాల చరిత్రలో తెలంగాణలో ఎన్నడు అమలు కానీ సంక్షేమ పథకాలు అభివృద్ధి కేవలం 8 సంవత్సరాల్లోనే సీఎం కేసీఆర్ చేసి చూపించారన్నారు. పార్టీలో చేరిన వారికి పార్టీలో సముచిత స్థానం లభిస్తుందన్నారు. బీఆర్ఎస్ జాతీయ పార్టీగా త్వరలో జరగనున్న రాజకీయాల్లో కీలకమైన పాత్ర పోషించనుందని, ప్రధానిగా సీఎం కేసీఆర్‌ను ప్రజలు అకాంక్షిస్తున్నారన్నారు. దేశంలో 18 బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఏ ఒక్క రాష్ట్రంలోనైనా తెలంగాణ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. దేశంలో ప్రధాని మోడీ కులాలు, మతాల మధ్య విద్వేశాలను రెచ్చగొడుతూ ప్రజలను తప్పుద్రోవ పట్టిస్తున్నారని, ప్రజలు వారికి త్వరలోనే బుద్ధి చెప్పి తరిమివేయడం ఖాయమన్నారు. పార్టీలో చేరిన వారు శ్రీధర్, హన్య, హర్య, కృష్ణతో పాటు పలువురు పార్టీలో చేరారు.

పార్టీలో చేరుతున్న వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

ప్రశ్నించే గొంతును గెలిపించుకుందాం...

అచ్చంపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త:ఉపాధ్యాయ, అధ్యాపక మేధావులకు మాత్రమే గొప్ప అరుదైన అవకాశం శాసనమండలిలో ఎమ్మెల్సీగా ఉండాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగ పరిషత్ కలలు కన్న విధంగా శాసనమండలిలో మేధావుల గొంతు ప్రతిధ్వనించాల్సిన అవసరం ఉందని, ఉపాధ్యాయ సమస్యలపై ప్రశ్నించే వారినే గెలిపించుకుందామని, ఉపాధ్యాయ, అధ్యాపక ఓటర్లపై గెలిచిన అభ్యర్థులు ప్రభుత్వ భజన పరులుగా, జనార్జనే ధ్యేయంగా మారిపోతూ విద్య రంగ సమస్యలను విస్మరిస్తూ, ఉపాధ్యాయుల, అధ్యాపకుల ఆత్మగౌరవానికి భంగం కలిగే విధంగా ప్రవహిస్తున్న తీరు బాధకరమని, నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట డివిజన్‌లోని పలు మండలాల్లోని కళాశాలల్లో ప్రచారం చేస్తూ యూపీఎస్ బలపర్చిన ఉమ్మడి ఉపాధ్యాయ, అధ్యాపక ఎమ్మెల్సీ సంఘాల అభ్యర్థి భుజంగరావు ఆవేదన వ్యక్తం చేశారు. శాసనమండలిలో మార్పు చేసి ఉపాధ్యాయ, అధ్యాపకుల సత్తా చాటి ఇలాంటి వారికి తగిన గుణపాఠం నేర్పించాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలంటే ధన ప్రవాహం, ప్రలోభాల ప్రవాహం, మందు విందు కాదని, నిఖార్సైన వ్యక్తులుగా ఉండాలన్నారు. ఎన్నికల బరిలో ఓటు అనే వజ్రాయుధాన్ని తమ అమ్ముల పొదలిలో భద్రపర్చుకోవాలని, అలాంటి బాణాన్ని ఎక్కుపెట్టి వదిలితే ప్రశ్నించే గొంతుగా పుట్టుకు రావాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వత్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు మామిళ్ల సుదర్శన్, రాష్ట్ర అసోసియేషట్ అధ్యక్షులు శ్రీధర్, పోకల సతీష్, నందకిశోర్, రాజు, సింగోటం, నారాయణగౌడ్, కాశన్న, శ్రీనివాస్, సుదర్శన్ తదితరులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ సంఘాల అభ్యర్థి భుజంగరావు

దేవరకద్రలో ఘనంగా వాసవీమాత పల్లకిసేవ..

- అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

దేవరకద్ర,డిసెంబరు 30 ప్రభాతవార్త: దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పల్లకిలో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు. పురోహితుల వేదమంత్రాలు,భక్తులు హరినామశ్చరణల మద్య ఈ సేవ ముందుకు కదిలింది. అనంతరం అమ్మవారి సన్నిధిలో అర్చకుడు హరిశంకరశర్మ అధ్వర్యంలో దేవస్థానం చైర్మెన్ కల్వకన్నయ్యశెట్టి పుట్టినరోజు సందర్భంగా ఆయన కుమారుడు కల్వనిచత అర్జున్,మనుమడు శ్రీహాన్,మనుమరాలు ధృతిశెట్టి వారిచేత ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవిమాత అమ్మవారు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

ఘనంగా కుంకుమార్చన..దేవస్థానంలో శ్రీ చక్రాలతో అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలితా సహస్రనామపారాయణం కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. మహామంగళహారతి,ప్రసాదవితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కల్వకన్నయ్యశెట్టి,కల్వకమ్మలమ్మ దంపతుల అధ్వర్యంలో భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ కల్వ కన్నయ్యశెట్టి, మహిళాసంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజుల రాణి,జిల్లా యువజన సంఘం కార్యదర్శి దోమహరికాంత్‌లతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

మంత్రి నిరంజన్ రెడ్డి పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు..

వనపర్తి టౌన్,డిసెంబర్ 30 ప్రభాతవార్త: వనపర్తి బీజేపీ నాయకులు శుక్రవారం వనపర్తి పోలీస్ స్టేషన్ లో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు ఆగష్టు 30,2022న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వనపర్తి మున్సిపాలిటీలో సంబందించిన నూతన పెన్షన్ల పంపిణీలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రతిపక్ష పార్టీల ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ పై ఢిల్లీలో మోదీ గడ్డం పెంచుకొని పొదువుగా ఆయన తన ముడ్డి తను కడుక్కోకుండా అని మంత్రి హోదాలో ఉన్న నిరంజన్ రెడ్డి వ్యక్తిగతంగా విమర్శించడం తగునా ప్రజల ముందు, అధికారుల ముందు లంగలు, బద్మాషులు, లఫూటులు అని ప్రజా ప్రతినిధులను విమర్శించడం ఎంతటివరకు సమంజసమని కాబట్టి ప్రదానిమోదీ పై దురుద్దేశంతోనే కావాలని విమర్శించినటువంటి మంత్రి నిరంజన్ రెడ్డి పై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని వనపర్తి పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ యుగంధర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో బీజేపీ ప్రధాన కార్యదర్శి నారాయణ, జిల్లా కార్యదర్శి పరుశురాం, పట్టణ బీజేపీ అధ్యక్షులు రామ్మోహన్, జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి బచ్చు రాము, పట్టణ బీజేపీ ప్రధాన కార్యదర్శి సూగూరు రాము, పట్టణ బీజేపీ కార్యదర్శి విక్రమ్ ఉన్నారు.

ఎస్ఐ యుగంధర్ రెడ్డి కి మంత్రి నిరంజన్ రెడ్డి పై ఫిర్యాదు చేస్తున్న బీజేపీ నాయకులు

వాల్మీకి సంఘ కమ్యూనిటీ భవనానికి రూ.5లక్షల నిధులు మంజూరు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 30, ప్రభాతవార్త:తిమ్మాజిపేట మండల కేంద్రంలో వాల్మీకి సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నాగర్‌కర్నూల్ నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి రూ.5లక్షల ప్రొసిడింగ్‌ను ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి వాల్మీకి సోదరులకు శుక్రవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో అందించారు. వాల్మీకి సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కౌకుంట్లలో విద్యార్థులకు రక్తపరీక్షలు

దేవరకద్ర,డిసెంబరు 30 ప్రభాతవార్త: దేవరకద్ర మండలం కౌకుంట్లలో శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 87 మంది పదవ తరగతి విధ్యార్థులకు స్థానిక మారుతి ల్యాబ్ అధ్వర్యంలో రక్తన మూన పరిక్షలు నిర్వహించారు. అలాగే 9వ తరగతి విధ్యార్థులకు రక్తనమూనాలను సేకరించి వారి గ్రూపులను నిర్ధారించారు. అలాగే పుస్తకంలోని బ్లడ్‌గ్రూపు పాఠాన్ని విధ్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మారుతి ల్యాబ్ నిర్వహకులు వేధవతి,రోఫ్,ఇంతియాజ్,వార్డు సభ్యుడు రవీ ందర్‌రెడ్డి, పాఠశాల చైర్మెన్ రాజు,గోవిందమ్మ,ప్రధానోపాధ్యాయులు అబ్దుల్‌హాఖ్,నాయకులు రవి,జయన్న,బాలకృష్ణలతో పాటు ఉపాధ్యాయులు,గ్రామస్థులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

రైతుభీమా చెక్కును అందజేసిన ఎమ్మెల్యే

దేవరకద్ర,డిసెంబరు 30 ప్రభాతవార్త: దేవరకద్రలో మృతిచెందిన రైతు కుటుంబానికి శుక్రవారం ఎమ్మెలే్య ఆల వెంకటేశ్వర్‌రెడ్డి రైతుభీమా చెక్కును అందజేశారు. దేవరకద్రకు చెందిన రైతు నరసింహ్మారావు గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో అట్టి రైతు కుటుంబానికి ప్రభుత్వం రూ.5లక్షల రైతుబీమాను మంజూరు చేసింది. అట్టి రైతుబీమా చెక్కును స్థానిక నాయులతో కలసి మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలం అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి,నాయకులు కొండ భాస్కర్‌రెడ్డి, మెడికల్‌షాపు రాము,ఖాజా,కొండల్ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి మార్కెట్ చైర్మెన్ రమేష్ గౌడ్‌ను ఘనంగా సన్మానించిన మిత్రబృందం ..

ముందస్తు అరెస్ట్‌లు చేయడం దుర్మార్గమైన చర్య...

కల్వకుర్తి, డిసెంబర్ 30, ప్రభాతవార్త: పోలీస్ రిక్రూట్‌మెంట్ సెలక్షన్‌లో చేపడుతున్న ప్రభుత్వ తీరుపై యువజన కాంగ్రెస్ చలో ప్రగతి భవన్ కార్యక్రమాన్ని తలపెట్టగా కేసీఆర్ ప్రభుత్వం అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య అని కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలన అంత ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా ఉందని, యువత ఎన్నో ఏళ్లుగా ఎదురు చూసి లక్షల రూ॥లు ఖర్చు పెట్టి శిక్షణ తీసుకొని పోలీస్ నిరుద్యోగులకు ఎన్నో ఆకాంక్షలు పెట్టి వారి ఆశలు, అడియాశలు చేస్తూ వారి జీవితాలతో ఆడుకుంటున్నారని ఆయన ఆరోపించారు. పోలీస్ నిబంధనలు కాకుండా కేసీఆర్ నిబంధనలతో ఉద్యోగాలను ఎంపిక చేసుకుంటున్నారని, సెలక్షన్‌లో ఎన్నో అవకతవకలు జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, దీనికి నిరసనగా నిరుద్యోగులకు మద్ధతుగా కాంగ్రెస్ పార్టీ ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం అక్కసుతో అణిచివేయాలని చూస్తుందన్నారు. అందుకే ముందస్తు అరెస్ట్‌లతో ఆందోళనలు కోరుకుంటుందని, ఎన్ని ప్రయత్నాలు చేసిన కాంగ్రెస్ పోరాట పటిమను ఆపదని విజయ్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. అరెస్ట్ అయిన యువజన కాంగ్రెస్ నాయకులను వెంటనే భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

బూత్ స్థాయిలో యూత్ కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యంగా...

-యూత్ జోడో... బూత్ జోడో...

కల్వకుర్తి, డిసెంబర్ 30, ప్రభాతవార్త: యూబత్ స్థాయిలో యూత్ కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొడిదల రాము, యూత్ జోడో బూత్ జోడో కల్వకుర్తి అసెంబ్లీ ఇన్‌చార్జి పుస్తకాల రాహుల్‌లు పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అసెంబ్లీ అధ్యక్షులు రాపోతు అనిల్‌గౌడ్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ నాయకులకు యూత్ జోడో... బూత్ జోడోపై శిక్షణ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొడిదల రాము, యూత్ జోడో బూత్ జోడో కల్వకుర్తి అసెంబ్లీ ఇన్‌చార్జి పుస్తకాల రాహుల్‌లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. దేశ వ్యాప్తంగా యూత్ కాంగ్రెస్ ప్రతి బూత్‌లో యువజన కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యంగా యూత్ జోడో... బూత్ జోడో కార్యక్రమాన్ని తీసుకున్నదని, కార్యక్రమంలో భాగంగా ప్రతి బూత్‌లో ఉన్న యాక్టివ్ యూత్ కాంగ్రెస్ కార్యకర్తలను యాప్ ద్వారా వారి వివరాలతో నింపాలని తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, యూత్ నాయకులు జంగయ్యగౌడ్, ఆరిఫ్, బండి సుదర్శన్, వంశీ, జావిద్, మాలిక్, అనిల్‌కుమార్, నాగర్జునగౌడ్, శ్రీహరి, ఆంజనేయులు, భరత్, శివ, రామకృష్ణ, ఆమెర్, వసూరాంనాయక్, యూసుఫ్, సతీష్, గణేష్, సుభాష్, అబూ, ఉదయ్ తదితరులు ఉన్నారు.

అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి...

కల్వకుర్తి, డిసెంబర్ 30, ప్రభాతవార్త: హరిహర పుత్రుడు అయ్యప్పస్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కల్వకుర్తి పట్టణ, మండల అయ్యప్పస్వాములు పేర్కొన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తా నుంచి ప్రధాన కూడళ్ల మీదుగా అయ్యప్పస్వాములు భైక్ ర్యాలీ నిర్వహించి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీఐ సైదులు, ఎస్ఐ రమేష్‌లకు బైరి రమేష్‌పై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పలువురు అయ్యప్పస్వాములు మాట్లాడుతూ కొడంగల్‌లో చేపట్టిన ఓ సమావేశంలో హిందు ఆరాధ్యదైవమాన అయ్యప్ప స్వామి మాలాధరణను అవహేళన చేసి కించపరుస్తూ మాట్లాడి బైరి నరేష్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. భైరి నరేష్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే హిందు సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని వారు హెచ్చరించారు. అయ్యప్పస్వాములు, హిందు దేవతలపై అసభ్య పదజాలం వాడుతూ హిందు మనోభావాలు దెబ్బతినేలా ప్రసంగించడం హిందు సమాజం మొత్తం నిరసన చేయడం, పోలీసులు బాధ్యతగా హిందు మనోభావాలు దెబ్బతిసిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పట్టణ, మండల అయ్యప్ప స్వాములు తదితరులు ఉన్నారు.

పిడియాక్ట్ నమోదు చేయాలి

బిజినేపల్లిలో... హిందూ దేవుళ్లను అయ్యప్పస్వామిని నోటికొచ్చినట్లు దూషించి హిందువుల మనోభావాలను కించపరిచిన బైరి నరేష్ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని పిడి యాక్ట్ నమోదు చేయాలని మండల అయ్యప్ప స్వాముల సమితి డిమాండ్ చేశారు. గురువారం నిర్వహించిన సమావేశంలో బైరి నరేష్ హిందూ దేవుళ్లను అయ్యప్పస్వామి పుట్టుకను కించపరుస్తూ హేళనగా మాట్లాడుతూ అవమానపరిచాడని అలాంటి వ్యక్తిపై పిడి యాక్ట్ నమోదు చేసి కఠినంగా శిక్షించాలని అయ్యప్పస్వామి మండలి సభ్యులు భారతీయ జనతా పార్టీ నాయకులు బజరంగ్‌దళ్ సభ్య లు, పలువురు హిందువులు డిమాండ్ చేశారు. ఇతర మతస్తులను కించపరిచే విధంగా మాట్లాడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకునేలా చట్టాలను చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కఠిన చర్యలు తీసుకోకపోతే దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు భూషయ్య, ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి మండల కమిటి సభ్యులు పులిందర్‌రెడ్డి, ఊరుకొండ ఊశన్న, శిల్ప శ్రీనివాసులు, తుమ్మల సురెందర్, వెంకటయ్య, ఇండ్ల శ్రీనివాసులు, గంగనమోని రాములు, గంగారం అశోక్, ముద్దం మధుసూదన్‌రెడ్డి, గంగనమోని మధు పాల్గొన్నారు.

సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి..

జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్

వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 30 ప్రభాతవార్త: టీఎస్-ఐపాస్ ద్వారా యువత సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి పొందాలని జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ సూచించారు. శుక్రవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టరన టీఎస్-ఐపాస్ సబ్సిడీ రుణాలపై కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎస్‌సీ, ఎస్టీలకు 3 యూనిట్లు, ఎస్టీలకు 15 యూనిట్లు పీహెచ్‌సీ లకు 3 యూనిట్ల చొప్పున సబ్సిడీ రుణాలను కమిటీ ఆమోదించినట్లు ఆయన వివరించారు. ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌సీ వర్గాల యువత ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోని ఆర్థికాభివృద్ధి పొందాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖల జనరల్ మేనేజర్ యాదగిరి, టీఎస్ ఎస్పీడీసీఎల్ఈ వేణుగోపాల్, డీటీసీపీ ప్రతాప్, టీఐ, విద్యాసాగన్, అడ్డి మాపకశాఖ అధికారి కురుమూర్తి, జీఎస్‌పీ నాగేందర్, డీఐసీసీఐ సెమశేఖర్, డీఐసీసీఐ సోమశేఖర్, ఎస్సీ కార్పోరేషన్ అధికారి మల్లికార్జున్, డీటీడీఓఏఓ దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పార్టీ బలోపేతానికి కృసి చేయాలి..

శక్తి కేంద్రం ఇన్చార్జీ నందిమళ్ల రవి

వనపర్తి టౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ అధికారంలోకి తెచ్చేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృసి చేయాలని బీజేపీ నాయకులు నందిమల్ల రవి అన్నారు. శుక్రవారం వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 7వ వారుల్లో శక్తి కేంద్రం ఇన్చార్జీ నందిమల్ల రవి ఆధ్వర్యంలో 112,125 పోలింగ్ బూత్ కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు. 112 పోలింగ్ బూత్ కమిటీ నుండి 22మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. అధ్యక్షునిగా గోకం చెన్నయ్య, ఉపాధ్యక్షునిగా గోకం యాదగిరి, జి.అంజి, ప్రధానకార్యదర్శి డి.కుమార్, సెల్ కన్వీనర్ ఎం.నందకుమార్ ను అలాగే బూత్ నెంబర్ 125 అధ్యక్షుడు సి.రాజేష్, ఉపాధ్యక్షులు సి.సంజీవ్, ప్రదాన కార్యదర్శి సి.అచల్, సెల్ కన్వీనర్ ఎన్. శివ లను సభ్యులుగా ఎన్నుకున్నట్లు నందిమల్ల రవి తెలిపారు.

బోధనాభ్యాస సామాగ్రి మేళా విజయవంతం..

పెబ్బేరు, డిసెంబర్ 30 ప్రభాతవార్త: పెబ్బేరు. శ్రీరంగాపురం మండలాలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన బోధనాభ్యాస సామాగ్రిని మేళా శుక్రవారం విజయవంతమైందని ఉమ్మడి మండల విద్యాధికారి జయరాములు అన్నారు. ఇరు మండలాల పరిధిలోని పాఠశాలల ఉపాధ్యాయులు ప్రతి పాఠశాలకు కనీసం 10 ఎగ్జిబిట్స్ ని ప్రదర్శించడం జరిగింది. మేళాకు ముఖ్య అతిథులుగా హాజరైన పెబ్బేరు ఎంపీపీ శైలజ కురుమూర్తి, పెబ్బేరు మండలం జడ్పీటీసీ పద్మా వెంకటేష్, శ్రీరంగాపూర్ మండల జడ్పీటీసీ రాజేంద్ర ప్రసాద్ యాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎడ్లుల కరుణ శ్రీసాయినాథ్, స్థానిక కౌన్సిలర్ సుమతి ఎల్లయ్య యాదవ్ మాట్లాడుతూ లో క్లాస్ నో కాస్ట్‌తో తయారు చేసిన బోధనాభ్యాసన కృత్యాలు ,ఆలా ఆకర్షణీయంగా ఉన్నాయని విద్యార్థులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి చాలా దోహదం చేస్తాయన్నారు. అనంతరం ఉపాధ్యాయులు ప్రదర్శించిన బోధనాభ్యాస సామాగ్రిలో ప్రతి విషయం నుండి ఉత్తయ ప్రదర్శన కనబరచిన 5 ఎగ్జిబిట్స్‌ను జిల్లా స్తాయికి ఎంపిక ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల ఎంపీడీఓ ప్రసన్న కుమారీ, ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారులు మద్దిలేటి, వరలక్ష్మీ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కురుమయ్య, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దళితుల జీవితాల్లో వెలుగులు నింపనున్న పథకమే దళితబంధు:ఎమ్మెల్యే

మాట్లాడుతున్న ఎమ్మెల్యే అబ్రహం

హార్డ్‌వేర్ షాపును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

అయిజ, డిసెంబర్ 30 ప్రభాతవార్త : రాష్ట్రంలో దళితుల జీవితాల్లో వెలుగు నింపే పథకమే దళితబంధు అని ఎమ్మెల్యే అబ్రహాం పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని సిందనూర్ గ్రామానికి చెందిన నరసింహ అనే వ్యక్తికి మంజూరైన దళితబంధు కార్యక్రమంలో భాగంగా హార్డ్‌వేర్ షాపును ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా వెనకబడిన దళిత కుటుంబాలలో ఆర్థిక స్వావలంబన తీసుకురావాలనే గొప్ప సంకల్పంతో దళిత బాంధవుడు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు దళితబంధు పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. దళిత బంధుతో రాష్ట్ర ప్రభుత్వం దళిత ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేయడమే కాకుండా ప్రత్యేక దృష్టితో ప్రతిష్టాత్మకంగా రూపొందించినీ దళితబంధు పథకం దళితుల ఆర్థిక అసమానతలను, అంతరాలను రూపుమాపి దేశంలో సామాజిక విప్లవానికి నాంది పలకనున్నదని అన్నారు. జాతిపిత మహాత్మాగాంధి, భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ వంటి మహనీయులు కన్న కలలు దళిత బంధుతో సాకారమవుతున్నాయని తెలిపారు. దళితుల అభ్యున్నతిపై ఉద్యమ కాలం నుంచే సీఎం కెసిఆర్ బృహత్తర ప్రణాళికతో ఉన్నారని, నేడు అమల్లోకి తెచ్చారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే దళిత బంధు సాయాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకుని ఆర్థిక పురోభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. దళితబంధు పథకం ఓ విప్లవాత్మక నిర్ణయమని, నిన్నటి వరకు డ్రైవర్లుగా పనిచేసినోళ్లు ఇవ్వాళ ఓ ట్రాక్టర్‌కు, కారుకు, పరిశ్రమలకు ఓనర్లు అయినందుకు ఈ ప్రాంత ఎమ్మెల్యేగా, ముఖ్యంగా ఒక దళిత బిడ్డగా నాకెంతో గర్వంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అమలు చేయాలన్నదే సీఎం కెసిఆర్ లక్ష్యమని చెప్పారు. అందరికి సమాన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతోనే కెసిఆర్ దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టినట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో విఎం అజయ్, సింగిల్ విండో చైర్మన్ రాముడు, వివిధ శాఖల చైర్మన్లు, వైస్ చైర్మన్లు, వివిధ మండలాల జడ్పీటిసిలు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, అధికారులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోడు భూములకు దరఖాస్తులు చేసుకున్న

ప్రతి రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలి...

-కలెక్టర్ కార్యాలయ ముట్టడి చేసిన పోడు రైతులు -సీపీఎం కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 30, ప్రభాతవార్త: జిల్లాలో పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని, 12500 మంది ధరఖాస్తులు చేసుకుంటే 300 మందికి హక్కు పత్రాలు ఇవ్వడమేమిటని సీపీఎం కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ ప్రశ్నించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రాం భవన్ నుంచి పోడు భూములకు ధరఖాస్తులు చేసుకున్న గిరిజనులు, గిరిజనేతర్లకు ప్రతి ఒక్కరికి హక్కులు పత్రాలు ఇవ్వాలని ర్యాలీ నిర్వహిస్తూ కలెక్టర్ కార్యాలయ ముట్టడి చేసి 2 గంటల పాటు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సీపీఎం కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ పాల్గొని మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలోని మారుమూల ప్రాంతంలో తరతరాలుగా పోడు భూములను సేద్యం చేసుకొని జీవనం గడుపుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, రైతాంగం పట్ల ఫారెస్ట్ అధికారులు రెవెన్యూ అధికారులు సక్రమంగా సర్వేలు చేయకుండా పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వకుండా భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలని కుట్రను చేస్తుందని వారు ఆరోపించారు. జిల్లాల్లో ధరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు హక్కు పత్రాలు ఇచ్చే వరకు ఎర్ర జెండా పార్టీ పోడు భూముల రైతుల పక్షాన పోరాటం చేస్తుందన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అదనపు కలెక్టర్ మోతిలాల్‌కు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు వర్గం పర్వతాలు, శ్రీనివాసులు, దేశ్యనాయక్, శంకర్‌నాయక్, శ్రీనివాసులు, మల్లేష్, అశోక్, శివవర్మ, రామయ్య, దశరథం, అశోక్, తారాసింగ్, మహిళలు తదితరులు ఉన్నారు.

సద్భావనతో కూడిన ఆలోచనలు జీవితాన్ని సన్మార్గంలోకి తీసుకెళ్తాయి...

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 30, ప్రభాతవార్త: సద్భావనతో కూడిన ఆలోచనలు జీవితాన్ని సన్మార్గంలోకి తీసుకెళ్తాయని, సత్యవంతంగా ఉంటేనే జీవితం ఆనందమయమవుతుందని, ప్రతి మానవుడు సత్యవంతులుగా జీవించాలని స్వర్ణమాల పత్రీ అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని కడ్తాల్‌లో ది హైదరాబాద్ పిరమిడ్ స్పిరిచ్యువల్ సోసైటీ ట్రస్ట్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో పత్రీజీ ధ్యాన మహాయాగం, మహిళా ధ్యాన మహాచక్రం-4 వేడుకలు శుక్రవారం అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఉదయం 5 గంటల నుంచి 7.30 గంటల వరకు నిర్వహిస్తున్న ప్రాత:కాల ధ్యానానికి వేల మంది పిరమిడ్ మాస్టర్లు హాజరయ్యారు. అనంతరం స్వర్ణమాల పత్రీ మాట్లాడుతూ సత్యవంతంగా జీవించడంతో పాటు సాధన చేస్తే జీవితం శివమయమవుతుందన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని, మన జీవితం మన ఆలోచన విధానంలో ఇమిడి ఉంటుందని, మన ఆలోచనలు ఏ విధంగా ఉంటే మన జీవితం కూడా అదే విధంగా ఉంటుందని ఆము తెలిపారు. చెడు భావాలతో కూడిన ఆలోచనలు చెడు భావాల్లోకి తీసుకొని వెళ్తాయని, ఎప్పుడు మంచి ఆలోచనలతో ఉంటే జీవితం అద్భుతంగా ఉంటుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న లక్షలాది ధ్యానులు హజరై పత్రీజీ శక్తిస్థల్‌కు ధ్యానంతో నివాళులర్పిస్తున్నారు. ఈ వేడుకల్లో శృతిలయ కల్చరర్ అకాడమీ ఆమనగల్లు ఆధ్వర్యంలో శాస్త్రీయ నృత్య ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో శృతీలయ కల్చరర్ అకాడమీ వ్యవస్థాపకులు దార్ల చిత్తరంజన్‌దాస్, అకాడమీ సలహాదారు పాపిశెట్టి రాము, శ్వేత, జ్యోతి, తిరుపతిగౌడ్, సభ్యులు ధనలక్ష్మి, సరిత, నాగర్జున, మాస్టర్ మనోజ్, సాహితి, విద్యార్థులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

కుష్టువ్యాధి గ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ

మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 30 ప్రభాతవార్త : ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నారాయణపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో కుష్టురోగులు పదహారు మందికి నెలకు సరిపడా పౌష్టికాహారం కిట్లను, గుడ్లను అందజేశారు. కార్యక్రమానికి అదనపు కలెక్టర్ మియాంక్ మిట్టల్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సమాజంలో కుష్టు రోగులను గుర్తించే ప్రక్రియ (ట్రేసింగ్) వారిని ఆసుపత్రికి ఆసుపత్రి వరకు (ట్రాకింగ్) మంచి మందులతో (ట్రీటింగ్) అనే స్టేజస్‌లో జరిగే ప్రక్రియలో పాల్గొనే ఫీల్డ్ స్టాఫ్, జిల్లా క్షయవ్యాధి సిబ్బంది, డాక్టర్లు వారి పాత్ర గొప్పదని, రోగులకు ఇంఇయన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కమిటి అందస్తున్న ఎనిమది వస్తువులతో ఆహారపు కిట్, ఎగ్స్ ఇవ్వడం అభినందనీయమని అన్నారు. డిఎంహెచ్ఓ రామ్మోహన్‌రావు మాట్లాడుతూ రోగులకు పలు సూచనలు చేశారు. అంతేకాక కుష్టువ్యాధి గతంలో మాదిరిగా కాకుండా మందులు వాడుతూ సమాజంలో అందరితో కలిసి మెలిసి ఉండవచ్చునని తెలిపారు. రెడ్‌క్రాస్ వారు ఇచ్చే పౌష్టికాహారం తినడం వల్ల మందులు శరీరంపై వెంటనే పని చేసి రోగం నివారించబడుతుందని అన్నారు. సుదర్శన్‌రెడ్డి ఛైర్మన్ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మాట్లాడుతూ, కుష్ఠు రోగులకు అందించే పౌష్టికాహారం ఒక కిట్‌కు రూ. 900, 30 గుడ్లు కలుపుకుని ఇది నిరంతరం ప్రక్రియ. దాతలు సహృదయంతో ముందుకు వచ్చి టిబి ముక్త్ భారత్ కార్యక్రమంలో పాల్గొనాలని చేయూతనందించాలని కోరారు. లైన్ అత్మరం ఎడికె వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ రంజిత్‌కుమార్, పావని, బాలాజీ, రెడ్‌క్రాస్ జిల్లా బాధ్యులు జొన్నల జయంత్‌రెడ్డి, నందు పటేల్, జొన్నల్ సుభాష్, జిల్లా టిబి ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు, 16గురు రోగులు పాల్గొన్నారు.

ఇరుముడి కట్టి తిరుమలకు బయలుదేరిన గోవిందస్వాములు

ఇటిక్యాల, డిసెంబర్ 30 ప్రభాతవార్త : మండల పరిధిలోని గోపాల్‌దిన్నె, పెద్దదిన్నె, ఎర్రవల్లి, యాక్తాపూర్ తదితర గ్రామాల నుండి 41 రోజుల గోవింద స్వాముల మండల దీక్ష సందర్భంగా శుక్రవారం మండల పరిధిలోని బీచుపల్లి పుణ్యక్షేత్రంలో గల కోదండరామాలయంలో గోవింద స్వాములు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో పూజలు నిర్వహించి ఇరుముడి కట్టి మన తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామి దర్శనానికి గోవింద స్వాములు బయలుదేరారు. ఇరుముడి కార్యక్రమానికి ఏఐసిసి కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ హాజరై గోవిందస్వాముల పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ మాట్లాడుతూ గోవింద స్వాములకు తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామి దర్శనం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. తిరుపతి బయలుదేరిన గోవిందస్వాములు గురుమూర్తి సత్యం, మద్దిలేటి స్వామి, ధర్మారెడ్డి, భగీరథ, సంజీవులు, రాజు, నరేష్, విజయ్‌లు ఉన్నారు. వీరితో పాటు కాంగ్రెస్ నాయకులు కిసాన్‌సెల్ అధ్యక్షుడు నాగరాజు, ఓబిసి రాష్ట్ర కార్యదర్శి షేక్షావలి ఆచారి, వడ్డేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు జయన్న, అలంపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రవల్లి సర్పంచ్ రవి, రుక్మానందరెడ్డి, మద్దిలేటి, పాండురంగ, వెంకటన్న, ఒబులేసు నాయుడు, ప్రభాకర్, సంపత్, శేఖర్, నరసింహ, రవిందర్, భాస్కర్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న బోధనోపకరణాల ప్రదర్శన..

దేవరకద్ర, డిసెంబర్ 30 ప్రభాతవార్త : దేవరకద్రలో జరిగిన మండల స్థాయి బోధనోపకరణాల ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు వినూత్న రీతిలో బోధనోపకణాలు తయారు చేసి నిర్వహించిన తొలిమెట్టు టిఎల్ఎం మేళాలో పరిసరాల విజ్ఞానంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన లక్ష్మిపల్లి పాఠశాలకు ప్రథమ బహుమతి లభించింది. ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ అధికారి ప్రసన్నకుమార్, దేవరకద్ర, కౌకుంట్ల కాంప్లెక్స్ హెచ్ఎంలు చంద్రకళ, అబ్దుల్ హక్‌ల చేతుల మీదుగా లక్ష్మిపల్లి ఉపాధ్యాయ బృందం పరిసరాల విజ్ఞానంలో ప్రథమ బహుమతి అందుకున్నారు. అదేవిధంగా తెలుగు బోధనోపకరణాల ప్రదర్శనలో కూడా ప్రతిభను చాటిన లక్ష్మిపల్లి పాఠశాలకు ప్రోత్సాహక బహుమతి లభించింది. ఇదిలా ఉండగా మండలస్థాయిలో నిర్వహించిన ఈ మేళాను దేవరకద్ర గ్రామ సర్పంచ్ కొండ విజయలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అకాడమిక్ మానిటరింగ్ అధికారి (ఎఎంఓ), వెంకట్రామారెడ్డి, సిఎంఓ బాలుయాదవ్, మండల విద్యాశాఖాధికారి ఎం. జయశ్రీ, తహసిల్దార్ జ్యోతిలు టిఎల్ఎం మేళాను సందర్శించారు. సందర్శనలో భాగంగా లక్ష్మిపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, అశ్విని చంద్రశేఖర్, కల్పన, బాసిద్‌లు ఏర్పాటు చేసిన బోధనోపకణాల ప్రదర్శనను ప్రత్యేకంగా తిలకించారు. మేళాలో ఉపాధ్యాయులు ప్రదర్శించిన బోధనోపకరణాలను వీక్షించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధనలో వినియోగించే బోధనోపకరణాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఉపాధ్యాయులు బోధనోపకరణాలను వినియోగిస్తూ పాఠ్యాంశాలను చెప్పాలని సూచించారు. కాగా మేళాలో ప్రతిభ కనబర్చిన పాఠశాలలకు ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి ప్రసన్నకుమార్, జిహెచ్ఎంలు చంద్రకళ, అబ్దుల్ హక్‌లను బహుమతులను అందజేశారు.

అమరుల త్యాగాల స్ఫూర్తితో విద్యా, ఉపాధికై ఉద్యమిద్దాం..

వనపర్తి టౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త: ఎస్ఎఫ్ఐ 53వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలు గల జెండాపు ఎస్ఎఫ్ఐ కళాశాల కమిటీ కార్యదర్శి మల్లేష్ ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

అలరించిన మ్యూజికల్ నైట్..!

ఉత్సాహపర్చిన సింగర్లు, ఆర్టిస్టులు, కమేడియన్లు

వేలాదిగా తరలివచ్చిన అభిమానులు

పకడ్బందీ ఏర్పాట్లు చేసిన టీపీసీసీ జనరల్ సెక్రెటరీ అనిరుధ్‌రెడ్డి టీం

మహబూబ్‌నగర్ ప్రతినిధి,డిసెంబర్ 30 ప్రభాతవార్త : జడ్చర్లలో టీపీసీసీ జనరల్ సెక్రెటరీ, జడ్చర్ల సమన్వయ కర్త జనంపల్లి అనిరుధ్‌రెడ్డి నూతన సంవత్సరం, ఆయన జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన మ్యూజికల్ నైట్ అందరినీ అలరించింది. స్థానిక బీఆర్‌ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అశేషజనం హాజరయ్యారు. పిల్లలుపెద్దలు అనే తేడా లేకుండా వేలాదిగా తరలిరావడంతో కళాశాల మైదానం నిండిపోయింది. యాంకర్‌గా శ్యామల జనాలను ఆకట్టుకోగా, సినీయర్ గాయకుడు మనోతో పాటు బుల్లెట్ బండి పాటతో ఆకట్టుకున్న మోహనభోగరాజు, లిప్సిక పాటలు పాడి జనాలను ఉర్రూతలూగించారు. అనంతరం కమెడియన్ సద్దాం తన స్కిట్లతో కడుపుబ్బా నవ్వించారు. పల్సర్ బైక్ జాన్సీ బృందం డ్యాన్సులకు యువత ఈలలు వేస్తూ ఆనందించారు. మ్యూజికల్ నైట్‌కు బిత్తిరి సత్తి మాటలు, చేష్టలు హైలైట్‌గా నిలిచాయి. జబర్దస్త్ కమేడియన్లు యాదమ్మరాజు,భాస్కర్,రియాజ్ తదితరులు పాల్గొని నవ్వులు పూయించారు. అభిమానులు, కార్యకర్తలు స్టేజి వద్దకు చేరుకోవడంతో అనిరుధ్‌రెడ్డి కలిపించుకొని నచ్చజెప్పడంతో కార్యక్రమం సజావుగా సాగింది. జనాలు, అభిమానులు అశేషంగా తరలిరావడంతో సిగ్నల్ గడ్డ వద్ద ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. కార్యమ్రానికి మాజీ పార్లమెంట్ సభ్యుడు, టీపీసీసీ నేత మల్లు రవి ఇతర నాయకులు పాల్గొన్నారు.

మానోపాడ్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డిఎస్పీ

గద్వాల టౌన్,డిసెంబర్ 30 ప్రభాతవార్త : వార్షిక తనిఖీలలో భాగంగా శుక్రవారం డిఎస్పీ సిహెచ్ రంగస్వామి మానోపాడ్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందితో ముఖాముచ నిర్వహించారు. పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకుని సర్వీస్‌కు సంబంధించిన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. విధినిర్వహణలో పోలీస్ అధికారులు, సిబ్బంది పోటీపడి విదులు నిర్వహించాలని ఫంక్షనల్ వర్టికల్ వారిగా విదులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలు, వారు నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో 5 ఎస్ ఇంప్లిమెంటేషన్‌ను పరిశీలించి ఫైలు సక్రమమైన పద్ధతిలో ఉంచాలని సూచించారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏ తరహా కేసులు ఎక్కువ నమోదవుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ప్రజల రక్షణ గురించి ఎల్లవేళలా అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని కేసులలో శిక్షల శాతం పెంచాలని సూచించారు. అధికారులు, సిబ్బంది ప్రొయాక్టివ్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని డీఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో మానోపాడ్ ఎస్సై సంతోష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్

కల్వకుర్తి,డిసెంబర్ 30 ప్రభాతవార్త : కల్వకుర్తి పట్టణంలో శుక్రవారం ఉదయం గస్తీ నిర్వహిస్తున్న పోలీసులకు అనుమతి లేకుండా అక్రమంగా దుందుబి వాగు నుండి ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేశారు. రఘుపతిపేట దుందుబి వాగు నుండి నాగర్‌కర్నూల్ ప్రాంతానికి చెందిన బాలరాజు,తాండూరు మండలానికి చెందిన రాము ఇద్దరికి చెందిన రెండు ఇసుక ట్రాక్టర్లు ఇసుక అక్రమ రవాణా చేస్తుండగా కల్వకుర్తిలో పంజుగుల్ల రోడ్డు దగ్గర పట్టుకుని రెండు ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి కేసు నమోదు చేశారు.

మాకు న్యాయం చేయండి..

కృష్ణవేణి కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యుల ఆవేదన

ధరూర్,డిసెంబర్ 30 ప్రభాతవార్త : జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలంలోని గార్లపాడు గ్రామానికి చెందిన కె. వెంకటేష్ గద్వాల కృష్ణవేణి జూనియర్ కళాశాలలో బైపిసి ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఈనెల 16వ తేదీన గద్వాల పట్టణంలోని కళాశాల యాజమాన్యం, అధ్యాపకుల వేధింపులకు గురై ఓ గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. అయితే మా కుమారుడు ఆత్మహత్య చేసుకుని 16 రోజులు కావస్తున్నా ఇప్పటి వరకు మా కుమారుడు చావుకు కారణమైన కళాశాల యాజమాన్యంపై పోలీస్ యంత్రాంగం, టౌన్ ఎస్సై, సిఐ, డీఎస్పీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని తల్లిదండ్రులు మల్లేష్, గోవిందమ్మలు ఆవేదన వ్యక్తం చేశారు. తమ కొడుకు చావుకు కారకులైన కళాశాల యాజమాన్యం కరస్పాండెంట్ రాజశేఖర్, లెక్చరర్ జిలానిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుని అరెస్టు చేసి కళాశాలను సీజ్ చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. లేని ఎడల తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి కళాశాల ముందు ఆత్మహత్య చేసుకుంటామని అన్నారు.

ప్రధాని తల్లి హీరాబెన్‌కు సంతాపం

ఇటిక్యాల,డిసెంబర్ 30 ప్రభాతవార్త : భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ మాతృమూర్తి అయిన హీరాబెన్ వంద సంవత్సరాలు జీవించి అనారోగ్య కారణాలతో శుక్రవారం తెల్లవారుజామున మరణించింది. ఆమె మృతి కారణంగా శుక్రవారం మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో మండల బిజెపి నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి సంతాపం తెలిపారు. కార్యక్రమంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షులు జగదీశ్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కెకెరెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి సంపత్, మండల ఉపాధ్యక్షులు శంకర్‌రెడ్డి, యువమోర్చా అధ్యక్షులు రాజేష్,కిసాన్‌మోర్చా అధ్యక్షుడు ఎల్లారెడ్డి, గోకారి, భరత్, లక్ష్మణ్, నారాయణ నాయకుడు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బిజెపి నాయకులు

డీఎస్పీకి వినతి పత్రం సమర్పించిన అయ్యప్పస్వాములు

గద్వాల టౌన్,డిసెంబర్ 30 ప్రభాతవార్త : జోగులాంబ గద్వాల కేంద్రం గద్వాల స్వాములు కొడంగల్ సభలో బేరి నరేష్ అయ్యప్పస్వామి జననం, విష్ణువు, ఈశ్వరుడు గురించి అనుచిత వ్యాఖ్యలు చేసి అయ్యప్ప స్వాములను హిందూ దేవుళ్లను, హిందూ ధర్మాన్ని హిందుత్వాన్ని అవహేళనగా మాట్లాడినందుకు నిరసనగా గద్వాలలో అయ్యప్ప స్వాములు ర్యాలీగా వెళ్లి బేరి నరేష్‌ను తక్షణమే అరెస్టు చేయాలని డీఎస్పీకి వినతి పత్రం సమర్పించారు.

కొత్తసంవత్సరం వేడుకలను ఆనందోత్సావాల మధ్య జరుపుకోండి:ఎస్పి శ్రీనయ్య

కోయిల్‌కొండ,డిసెంబర్ 30 ప్రభాతవార్త : కొత్త సంవత్సరం వేడుకలను ప్రజలంతా ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఎస్పి శ్రీనయ్య ప్రజలకు సూచించారు. శుక్రవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ నూతన సంవత్సరం వేడుకలను 31 అర్ధరాత్రి వరకే నిర్వహించుకోవాలన్నారు. మద్యం సేవించి ఎలాంటి వాహనాలు నడపరాదన్నారు. అతివేగంతో వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దన్నారు. ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్‌కు వెళ్లడం మంచిది కాదన్నారు. రోడ్లపై కేరింతలు కొడుతూ జల్సాలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ప్రమాదాలు సంభవిస్తే కుటుంబాలు ఇబ్బందులకు గురవుతాయన్నారు. నూతన సంవత్సరం వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఈసందర్భంగా సూచించారు.

కొండచెరువు ఆయకట్టుకు నీటి విడుదల

కోయిల్‌కొండ,డిసెంబర్ 30 ప్రభాతవార్త : మండల కేంద్రమైన కోయిల్‌కొండలోని కొండ చెరువు ఆయకట్టుకు యాసంగి పంట కోసం శుక్రవారం గ్రామసర్పంచ్ బి. కృష్ణ నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయకట్టుకు సరిపడా నీరు చెరువులో నిల్వ ఉందని రైతులు వరినాట్లు వేసుకుని పంటలు పండించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు కమిటి అధ్యక్షుడు కురుమయ్య, దస్తు,నారాయణ, రాములు, వేణు, ఆరెభీముడు, రమేష్, లక్కిగౌడ్, ఆంజనేయులు, శివాజీ, గడ్డం బాలరాజు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో సామర్థ్యాలు పెంచితే విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది..

విలువలతో కూడిన విద్యను అందించాలి...

తొలిమెట్టుతో విద్యార్థుల్లో పెరుగుతున్న విద్యా ప్రమాణాలు..

జడ్పీ సీఈఓ వెంకటరెడ్డి.

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ సీఈఓ వెంకట్ రెడ్డి

జల్లాఘణపురం,డిసెంబర్ 30 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు విద్యార్థుల్లోని మౌలిక సామార్థ్యాల అభివృద్ధికి ఉపయోగపడే టీఎల్ఎం మేలాలో ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల ఎఫ్ఎల్ఎం ల ప్రదర్శనను జడ్పీ సీఈఓ వెంకట్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఉపాధ్యాయులు తయారు చేసిన టీఎల్ఎం ప్రదర్శన అబ్బురపరిచే విధంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో బేసిక్ విద్యను పెంచితే విద్యార్థుల సంఖ్య క్రమంగా పెరుగుతుందని ఆకాంక్షించారు. విద్యార్థులకు మంచి విద్యను అందించి తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితిని చితికి పోకుండా కాపాడాలని సూచించారు. ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులకు తల్లిదండ్రులు ఫీజులు కట్టలేక చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల్లో సృజనాత్మకత శక్తిని పెంపొందించడానికి ప్రతి ఉపాధ్యాయుడు కృసి చేయాలని అన్నారు. విద్యార్థులకు సులభంగా విద్య అర్థం కావడానికి టీఎల్ఎం ఎఫ్ఎల్ఎం పరికరాలు ఉపయోగపడతాయని అన్నారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు తెలుగు, ఆంగ్లం, గణితం, పరిసరాల విజ్ఞానం శాస్త్రాలపై అవగాహన పెంచాలని అన్నారు. విద్యార్థులు వినడం చూడడం ద్వారా విద్యను సులభంగా నేర్చుకుంటారని అన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఆటల ద్వారా సాంఘిక మాద్యమాల ద్వారా క్యూఆర్ కోడ్ సిస్టంతో సామర్థ్యాలను పెంపొందించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారని అన్నారు. మౌలిక భాష గణిత సామార్థ్యం విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కలిసి పంచుకోవాలని అన్నారు. పాఠశాలలో తయారు చేసిన టీఎల్ఎం మేలాతో సమాజానికి సందేశం పంపడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని ఆకాంక్షించారు. సమాజంలో విద్య ఆరోగ్యం బాగుంటేనే సామాజిక ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయని అన్నారు. ప్రతి విద్యార్థిలోని నైపుణ్యాలను పెంపొందించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. అనంతరం టీఎల్ఎం మేళాలో అద్భుత ప్రదర్శనలను ప్రదర్శించిన వారిని మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థాయిల్లో ఎంపిక చేసి జిల్లా స్థాయికి పంపుతామని ఎంఈఓ ఉషారాణి తెలిపారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ సామ్యా నాయక్, సర్పంచ్ వెంకటరమణ, జీసీడీఓ సుబ్బలక్ష్మీ, ఎంపీడీఓ విజయ్ కుమార్, జీహెచ్ఎం లు వేణుగోపాల్, అజిమ్ భాష, గ్రామ పెద్దలు వెంకటేష్, ఉపాధ్యాయులు, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

హిందూ దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని అరెస్టు చేయండి..

సుభాష్ చౌరస్తాలో ధర్నా రాస్తారోకో..

ధర్నా చేస్తున్న హిందూ సంఘాల నాయకులు

పెబ్బేరు,డిసెంబర్ 30 ప్రభాతవార్త: పెబ్బేరు అయ్యప్ప స్వామి భక్తులు, ఇతర హిందూ సంఘాల నాయకులు ఓ నాస్థికుడు భారత నాస్థిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరీ నరేష్ హిందూ దేవుళ్లను అవమానపరిస్తూ అసభ్య పదజాలంతో మాట్లాడిన వాఖ్యాలను ఖండిస్తూ శుక్రవారం స్థానిక సుభాష్ చౌరస్తాలో గంటపాటు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎక్కడిక్కడ వాహనాలు నిలిచిపోవడంతో స్థానిక ఎస్ఐ రామస్వామి హిందూ సంఘాల నాయకులకు హామీ ఇస్తూ బాదితుడిపై తగిన చర్యలు తీసుకునే విధంగా పై అధికారులకు పంపి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయ్యప్ప స్వామి భక్తులు, హిందూ సంఘాల నాయకులు చౌరస్తా నుండి పోలీస్ స్టేషన్ వరకు నిరసన ర్యాలీతో పోలీస్ స్టేషన్ లొ బైరీ నరేష్ పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ పిటిసన్ అందజేశారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు, హిందూ సంఘాల నాయకులు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి చరిత్రను తెలుసుకోకుండా ఎవరో చెప్పిన మాటలు విని లేదా వాడికి నచ్చినట్లు పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడితే హిందూ సమాజం నీ తల నరుకుతుంది బిడ్డ అంటూ నాస్తిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు, దేవుళ్లను కించపరిచే నాస్తికులందరికి పెబ్బేరు హిందూ సంఘాల నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు, హిందూ సంఘాల నాయకులు పేర్కొన్నారు.

అయ్యప్ప దీక్షపై అవహేళనగా మాట్లాడడం దారుణం..

ఎస్ఐకు వినతిపత్రం అందిస్తున్న అయ్యప్ప స్వాములు

జల్లాఘణపురం,డిసెంబర్ 30 ప్రభాతవార్త: అయ్యప్ప స్వామి పుట్టుకపై అయ్యప్ప దీక్షలపై తప్పుడు ప్రచారం చేస్తున్న బైరి నరేష్ ను కఠినంగా శిక్షించాలని శుక్రవారం అయ్యప్ప మాలదారులు ఆంజనేయాస్వామి మాలాదారులు ఎస్ఐ వెంకటేష్ గౌడ్ కు వినతిపత్రం అందజేశారు. అయ్యప్ప స్వాములు, ఆంజనేయస్వామి మాలాధారణ చేసిన స్వాములు బస్టాండ్ ఆవరణ నుండి ర్యాలీగా పోలీస్ స్టేషన్ వరకు వెళ్లి హిందూవుల మనోభావాలు దెబ్బతీసే వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ హిందూ మతానికి అనుకూలంగా వందలాది భక్తులు నినాదాలు చేశారు. అయ్యప్ప స్వామిల నమ్మకాలను హేళనగా మాట్లాడడం, అవమానకరంగా వ్యాఖ్యాల చేయడానికి స్వాములు ముక్తకంఠంతో ఖండించారు. అయ్యప్ప స్వామి పుట్టుకను ఉద్దేశపూర్వకంగా కించపరచడం దారుణమైన చర్యగా అభివర్ణించారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా అయ్యప్ప స్వామి గురించి అపహస్యం చేస్తూ అనుచిత వ్యాఖ్యలు సోషల్ మీడియాలో మాట్లాడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. తప్పుడు పోస్టులు చేస్తున్న బైరి నరేష్‌పై క్రిమినల్ చర్యలు చేపట్టాలని అన్నారు. వందలాది స్వాములు ఒకేసారి రావడంతో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా గౌరవాధ్యక్షుడు గాండ్ల రాములు, గురుస్వాములు, అయ్యప్ప స్వామి భక్తులు, ఆంజనేయ స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ప్రజలకు అధికారులు ప్రజా ప్రతినిధులు అందుబాటులో ఉండాలి:పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి

మహ్మదాబాద్,డిసెంబర్ 30 ప్రభాతవార్త : బిఆర్ఎస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి అవుతుందని దేశంలో ఎక్కడాలేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అమలు చేసిందని ప్రతి రైతుకు అండగా నిలిచిందని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మహ్మదాబాద్ మండల పరిధిలోని దేశపల్లి గేట్‌లోని ఫంక్షన్‌హాల్‌లో బిఆర్ఎస్ పార్టీ కార్యాకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా ఉంటుందని పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతిఒక్క కార్యకర్త కృషి చేయాలని అన్నారు. గ్రామంలో ప్రధాన సమస్యలు ఉంటే మండల స్థాయిలో ఉండే పార్టీ నాయకులు సమస్యలు పరిష్కారమయ్యే విధంగా చూడాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ద్వారా అనేక సంక్షేమ పథకాలు సీఎం కెసిఆర్ ప్రజలకు అందిస్తున్నారని సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి తెలిసేలా గ్రామస్థాయిలో మండల స్థాయిలో ప్రజలకు తెలియజేయాలని వచ్చే ఎన్నికలలో మళ్లీ టిఆర్ఎస్ పార్టీ గెలిచేలా ప్రతి ఒక్క కార్యకర్త పార్టీకి కట్టుబడి పని చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి మాధవి, జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మహ్మదాబాద్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బిక్షపతి,సర్పంచ్ కిరణ్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ వెంకట్రాంరెడ్డి, మంగంపేట సర్పంచ్ గీతాపాండు, సర్పంచ్ రఘు, వివిధ గ్రామాల ఎంపిటిసిలు, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న టీచింగ్ లెర్నింగ్ మేళా

వీక్షించిన వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు

టీచింగ్ లెర్నింగ్ మేళాను తిలకిస్తున్న ఉపాధ్యాయులు

రాజాపూర్,డిసెంబర్ 30 ప్రభాతవార్త : విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకే ఉపాధ్యాయులు టీచింగ్ లెర్నింగ్ మేళాలు నిర్వహించినట్లు జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఈ మేరకు రాజాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మండలంలోని వివిధ గ్రామాల పాఠశాలల ఉపాధ్యాయులు టీచింగ్ లెర్నింగ్ మేళాను నిర్వహించారు. విద్యార్థుల విద్యాభ్యాసం సక్రమంగా సాగేందుకు ఇలాంటి మేళాలు ఉపయోగపడతాయని తెలిపారు. వివిధ పాఠశాలలకు చెందిన 150 ప్రదర్శన పరికరాలను తయారు చేసి ప్రదర్శించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా టీచింగ్ లెర్నింగ్ మేళా కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిదులు, అధికారులు సందర్శించి ప్రశంసించారు. కార్యక్రమంలో రాజాపూర్ మండల ఎంపిపి సుశీల రమేష్ నాయక్, జడ్పీటిసి మోహన్ నాయక్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు బచ్చిరెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపిపి నర్సింలు, మండల కో ఆప్షన్ సభ్యులు అల్తాఫ్‌బేగ్, నాయకులు నరహరి, సత్తయ్య, అచ్చయ్య, వెంకట్రావు, సేవ్యనాయక్, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మినరల్ వాటర్ ప్లాంట్, డిజిటల్ క్లాస్ రూం ప్రొజెక్టర్‌ను ప్రారంభించిన గొంగళ్ల రంజిత్‌కుమార్

డిజిటల్ క్లాస్‌రూంను ప్రారంభించిన దృశ్యం

ధరూర్,డిసెంబర్ 30 ప్రభాతవార్త : మండలంలోని ఉప్పేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్, డిజిటల్ క్లాస్‌రూం (ప్రొజెక్టర్)ను నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా ఛైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్ ప్రారంభించారు. పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా ఈ పాఠశాలలో ఉన్నటువంటి వాటర్ ప్లాంట్ సమస్య, డిజిటల్ ప్రొజెక్టర్ లేని విషయాన్ని రంజిత్‌కుమార్ దృష్టికి తీసుకురాగా, హైదరాబాద్‌లోని ఎన్ఆర్ఐటిఎస్ కాలేజ్ ఐపిఎఫ్ఎఐ యూనివర్సిటీ విద్యార్థుల బృందంచే నడపబడుతున్నటువంటి స్ట్రీట్ కాజ్ ఎన్జీఓ సహకారంతో పాఠశాలకు వాటర్ ప్లాంట్‌ను, డిజిటల్ ప్రొజెక్టర్‌ను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా పాఠశాలకు ప్రొజెక్టర్‌ను అందజేసినందుకు ఎన్జీఓ మిత్ర బృందాన్ని గొంగల్ల రంజిత్‌కుమార్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, ధరూర్ మండల అధ్యక్షులు నెట్టెంపాడు గోవిందు, కెటిదొడ్డి మండల నాయకులు అంజి, రంగస్వామి, ప్రేమ్‌రాజ్, వెంకటేష్, రామాంజనేయులు, హనుమేష్, నర్సింహులు, సుదర్శన్ పాల్గొన్నారు.

మానవ హక్కుల దినోత్సవంపై సమీక్షా సమావేశం

మొదటి పేజీ తరువాయి భాగం...

ప్రదర్శిస్తున్నారని దళిత సంఘాల నాయకులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన కలెక్టర్ ఇక నుంచి గ్రామాల్లో జరిగే మతపరమైన వేడుకల నిర్వహణకు ఏర్పాటు చేసే ముందస్తు సమావేశంలోనే సివిల్ రైట్స్‌డే నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశం తహసీల్దార్ ఆధ్వర్యంలో నిర్వహించాలని, వేడుకల సందర్భంగా తహసీల్దార్ పర్యవేక్షణ ఉండే విధంగా తగు ఆదేశాలు జారీ చేయాలని ఆర్డీఓలను ఆదేశించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రామేశ్వర్‌రావు, డీఎఫ్ఓ రోహిత్‌రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ జిల్లా అధికారి రాంలాల్, జిల్లా అధికారులు, ఆర్డీఓలు, డీఎస్పీలు, దళిత సంఘం నాయకులు శంకర్‌నాయక్, బాలరాజు, డి.ధర్మరాజు తదితరులు ఉన్నారు.

ఈవీఎం గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

మొదటి పేజీ తరువాయి భాగం...

అశ్రద్ధ తగదని, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. ప్రతి మూడు నెలలకోమారు ఈవిఎం గోదాములను పరిశీలిస్తున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో గద్వాల తహసిల్దార్ వెంకటేష్, సూపరింటెండెంట్ వరలక్ష్మి, ఆర్ఐ వెంకటేశ్వర్‌రెడ్డి, బిజెపి రామచంద్రారెడ్డి, వైఎస్ఆర్ ఆర్టిపి రెహమాన్, సిపిఐ అంజన్నయ్య, సిపిఐ ఎంవి నరసింహ, కాంగ్రెస్ షేక్ జమీల్, ఏఐఎంఐఎం ఎండి రఫీ, సురేష్, ధరణి సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

నిబంధనలను పాటిస్తూ కొత్త సంవత్సరం వేడుకలను నిర్వహించుకోవాలి :జిల్లా ఎస్పీ అపూర్వరావు..

మొదటి పేజీ తరువాయి భాగం...

జరిగిన సంఘటనలు దృష్టిలో ఉంచుకోపి రేపటి రోజున ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి 9గంటల నుండి మరుసటి రోజు తెల్లవారుజామున 3గంటల వరకు ముమ్మరంగా వాహన తనిఖీలు పాయింట్లను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు.ఇందుకోసం ప్రత్యేక పోలీస్‌బృందాలను ఏర్పాటుచేయడం జరిగిందని, కావున మద్యం సేవించి వాహనాలు నగపరాదని, మైనర్లు ఎట్టి పరిస్థితుల్లో వాహన డ్రైవింగ్ అనుమతించకూడదని, త్రిబుల్ రైడింగ్ అతివేగం వాహనాలను నడపడంతో పాటు సైలెన్సర్ తొలగించి వాహనాలను నడపడం లాంటి చర్యలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని అలాగే వాణిజ్య సముదాయాలు నిర్దేశించిన సమయానికి మూసివేయాలని డీజేలు, ఇతర శబ కాలుష్యాన్ని ఏర్పరిచి ఇతరులకు ఇబ్బంది కలిగించే వాటికి అనుమతి లేదని ఎస్పీ తెలిపారు. కోవిడ్ కొత్త వేరియంట్ ప్రమాదం పొంచి ఉంది కావున పబ్లిక్ ప్రదేశాల్లో, ప్రదాన రోడ్డు మార్గాల్లో నూతన సంవత్సరం వేడుకలను నిర్వహించుకోరాదని, కోవిడ్ కొత్త వేరియంట్ ముప్పు ఉన్నందున వీలైనంత వరకు ప్రజలు తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషాల నడుమ ఇండ్లలోనే నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుకోవాలని ఎస్పీ సూచించారు. వనపర్తి జిల్లా పరిధిలోని ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

గద్వాల ఇన్చార్జీగా రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ

వనపర్తి టౌన్,డిసెంబర్ 30 ప్రభాతవార్త: గద్వాల అసెంబ్లీ ఇన్చార్జీగా రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు వన